
## నాలుగు శాఖలు... నాలుగు గంటలు...

# ఫలితం సున్నా!

- ఇటుక బట్టీలపై యాక్షన్ ఎక్కడ?
- తనిఖీలు డ్రామా... అక్రమ ఇటుక బట్టీల అసలు కథ.!
- అడుగడుగున అక్రమార్జన... అధికారులు చూస్తూ చూస్తూ మౌనం!
- బట్టీలు పొగలు కక్కుతున్నా... శాఖలు మాత్రం చేతులు ఎత్తేశాయా?
- చెకింగ్ పేరుతో టైం పాస్... అక్రమాలపై చర్యలు జీరో!












**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 28 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ గండి మైసమ్మ రెవెన్యూ పరిధిలోని కోతి నారు చెరువు ఆక్రమణపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల కథనాల ప్రకారం, చంద్రబాబు అనే వ్యాపారి చెరువును ఇష్టారాజ్యంగా వినియోగిస్తూ అక్రమంగా ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. చెరువులోని మట్టిని, నీటిని ఉపయోగించుకుని ఇటుకలు తయారు చేస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నట్లు సమాచారం.

ఇటుక బట్టీల నిర్వహణ వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్ర కాలుష్యం వ్యాపిస్తున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దట్టమైన పొగలు, ధూళి కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు. మరోవైపు, ఈ బట్టీల్లో బాల కార్మికులను పనిచేయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

అయితే, ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు ఉన్నాయి. తన కార్యకలాపాలు బయటపడకుండా ఉండేందుకు సంబంధిత శాఖలను 'మేనేజ్' చేస్తూ వ్యాపారం సాగిస్తున్నాడని ఆరోపిస్తున్నారు.చెరువు ఆక్రమణ, పర్యావరణ కాలుష్యం, బాల కార్మికుల వినియోగం వంటి అంశాలపై తక్షణ విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారులు స్పందించి అక్రమ బట్టీలపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

**కళ్ళముందే మట్టి డంపింగ్ అవుతున్న చర్యలు శూన్యం.**
**అక్రమ ఇటుక బట్టీలపై అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల్లో ఆగ్రహం**

కుకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ ఇటుక బట్టీల వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. ఇటీవల రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్, ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా సుదీర్ఘంగా తనిఖీలు నిర్వహించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.తనిఖీల సమయంలోనే పెద్ద ఎత్తున మట్టి డంపింగ్ జరుగుతున్నప్పటికీ, ఆ మట్టి ఎక్కడి నుంచి తరలిస్తున్నారన్న అంశంపై అధికారులు ప్రశ్నించకపోవడం గమనార్హం. దీంతో అక్రమ కార్యకలాపాలపై అధికారులు కన్నుగప్పుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఇక ఈ వ్యవహారంపై స్థానికుల్లో అనుమానాలు మరింత పెరిగాయి. సదరు నిర్వాహకుడు "చంద్రబాబు" నుండి అధికారులు భారీగా లంచాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణలు నిజమా కాదా అన్నది పక్కన పెడితే, అధికారుల మౌనం మాత్రం ప్రజల్లో అనుమానాలకు బలాన్నిస్తోంది.అక్రమ బట్టీల కారణంగా పరిసర ప్రాంతాల్లో కాలుష్యం పెరిగి, ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత శాఖలు చర్యలు తీసుకోకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఈ వ్యవహారంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని హెచ్చరిస్తున్నారు.

## డ్రగ్స్‌కుబానిసలు కాకుం డా యువతను కాపాడు కుందాం
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పిలుపు

**వరంగల్ :** డ్రగ్స్‌కు బానిస లుగా మార కుండా యువత ను కాపాడు కోవాల్సిన బాధ్య త మనందరిపై వుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలియ జేసా రు. నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని మంగళ వారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము లోని సమా వేశ ప్రాంగణంలో నిర్వ హించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత స్టేషన్ అధికారు లను అడిగి తెలుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసు ల పురోగతికై తీసు కోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారు లకు సూచనలు, సలహాలను అందజేసారు. అనంతరం అధికారులను ఉద్దేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మూగ జీవాల అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా వుం డాలని, సూ చించారు. ఇతర ప్రాంతాల నుండి వరంగల్ పోలీస్ కమి షనరేట్ పరిధిలోకి రా కుండా జాగ్రత్త పడాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్ణీత సమ యాల్లో షాపులు మూసివేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాల న్నారు , సమయ పాలన పాటించని షాపుల యజమా నులపై కేసులను నమోదు చేయడంతో పాటు వారినీ డిసిపి



స్థాయి పోలీస్ అధికా రుల ఏదుట బైండోవర్ చేయా ల్సి వుంటుందన్నారు, పెట్రోల్, డిజిల్ కోరతపై తప్పుడు ప్రచారం కారణంగా పెట్రోల్ బంకులకు తరలివస్తున్న రద్దీ ని దృష్టి లో వుంచుకోని శాంతి భద్రతల సమస్యలు రా కుండా స్థానిక పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణ లో భాగంగా ప్రతి పోలీస్ స్టేష న్ పరిధిలో ము మ్మరంగా విద్యా సంస్థలతో పాటు, గ్రామాల్లో, ప్రధాన కూడళ్ళల్లో మత్తు పదార్థాలకు వ్యతిరే కంగా విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పి ంచాలని ఆదే శించారు, ముఖ్యంగా విద్యా సంస్థలకు వంద మీటర్ల పరిధి లోని ఎలాంటి పోగాకు ఉత్ప త్తులకు సంబంధించి విక్రయా లు జరగకుండా చర్యలు తీసు కోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదే శించారు. మత్తుపదార్థాల నియంత్రణతో పాటు, పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు కావడంలోను ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారు లు, సిబ్బందికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా నగదు రివార్డులతో ప్రశంసా పత్రాలను అందజే శారు. సమావే శంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమ హే ంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మని షా నేహ్రా, అదనపు డిసిపిలు రవి, బాల స్వా మి,సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, సబ్-ఇన్స్‌స్పెక్టర్లుపాల్గోన్నారు.

## డాక్టర్ సూచన లేకుండా ఈ మందులను వాడితే ప్రమాదమే.. అనేక సమస్యలు వస్తాయి..

బరువు తగ్గడం, టైప్-2 డయాబెటిస్ నియంత్రణ కోసం చాలా మంది మందులను వాడుతున్నారు. అయితే 1 ఔషధాలపై ప్రముఖ వైద్య నిపుణులు కీలక హెచ్చరికలు జారీ చేస్తు న్నారు. వీశీబఅయిుతీశీ వంటి మందులు వేగం గా బరువు తగ్గించే క్విక్ ఫిక్స్ కాదని స్పష్టం చేస్తున్నారు. డాక్టర్ సూచన లేకుండా ఈ మందులను వాడితే ప్రమాదమే.. అనేక సమస్యలు వస్తాయి.బరువు తగ్గడం, టైప్-2 డయాబెటిస్ నియంత్రణ కోసం చాలా మంది మందులను వాడుతున్నారు. అయితే 1 ఔషధాలపై ప్రముఖ వైద్య నిపుణులు కీలక హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వంటి మం దులు వేగంగా బరువు తగ్గించే క్విక్ ఫిక్స్ కాదని స్పష్టం చేస్తున్నారు. ఇవి దీర్ఘకాలికంగా ఊబ కాయం టైప్-2 డయాబెటిస్ వంటి సమస్యల నిర్వహణ కోసం మాత్రమే ఉపయోగి ంచాల్సిన ప్రిస్క్రిప్షన్ ఔషధాలని వారు చెబుతున్నారు. ఇటీవలి కాలంలో సెమాగ్లూటైడ్ పేటెంట్ ముగియడంతో భారతత్‌లో అనేక జనరిక్ వేరియంట్లు మార్కెట్లోకి వచ్చాయి. దీని వల్ల ఈ మందులు విస్తృతంగా ప్రచారం పొందుతు న్నాయి. అయితే దీనివల్ల అసలు అవసరమైన రోగులకు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం..** మందులు శాస్త్రీయంగా ప్రభావవంతమైనవే అయినప్ప టికీ, వాటిని వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వా డాలని నిపుణులు తెలియజేస్తున్నారు. ఎండో్ర్ కైనాలజిస్ట్ లేదా వీణ మెడిసిన్ అర్హత కలిగిన వైద్యులే ఈ మందులను సూచించాలి. ఈ ఔషధాలకు కొన్ని దుష్ప్రభావాలు ఉండే అవకాశం ఉన్నందున నిపుణుల పర్యవేక్షణ చాలా కీలకం. ఇటీవల డ్రగ్ నియంత్రణ సం స్థలు అనధికారికంగా ఈ మందుల విక్రయ ంపై చర్యలు కూడా ప్రారంభించాయి. అంతేకా కుండా ఈ మందులను తప్పుగా వాడటం వల్ల గాల్ బ్లాడర్ రాళ్లు, డీహైడ్రేషన్, ప్రోటీన్ లోపం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక సరైన రోగులు మాత్రమే వైద్యుల పర్యవేక్షణలో వీటిని వాడాలి. అలాగే ఈ మందులు తీసుకునేంత వరకు మాత్రమే ప్రభా వం చూపుతాయి. మధ్యలో ఆపేస్తే దాదా పు 70 శాతం కేసుల్లో మళ్లీ బరువు పెరిగే అవ కాశం ఉంటుందని నిపుణులు హెచ్చ రిస్తున్నారు.

**వైద్యుల సలహాను కచ్చితంగా పాటించాలి..** అదే విధంగా ఒకప్పుడు ఈ మందులు చాలా ఖరీదై నవిగా ఉండేవి (రూ. 16వేల నుంచి రూ. 20వేల వరకు), కానీ ఇప్పుడు జనరిక్ వేరియంట్లతో ధరలు గణనీయంగా తగ్గాయి. ఊబకాయం ఒక క్లిష్టమైన ఆరోగ్య సమస్య. దీన్ని కేవలం మందులతోనే కాకుండా, సరైన ఆహారం, వ్యాయామంతో కలిపి నిర్వహించాలి. +ూా-1 ఔషధాలు వాడేటప్పుడు కండరాల నష్టం, పోషకాహార లోపం, జీర్ణ సంబంధ సమస్యలు, పాంక్రియాటైటిస్, కిడ్నీ సమస్యలు వంటి దుష్ప్రభావాలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ మందులను స్వయంగా వాడటం ప్రమాదకరం. తప్పనిసరి గా వైద్యుల సలహాతో మాత్రమే వాడాలి. బరువు తగ్గడం కోసం షార్ట్‌కట్‌గా కాకుండా, దీర్ఘకాలిక ఆరోగ్య నిర్వహణలో భాగంగా మాత్రమే ఈ మందులను ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## పప్పు దినుసులను తిన్నాక అజీర్తి వస్తుందా.. అయితే కారణం ఇదే..



శాకాహారులు ప్రోటీన్ల కోసం ఎక్కువగా పప్పు దినుసులపై ఆధారపడతారు. అయితే శాకాహార ప్రోటీన్లు తిన్న తర్వాత కొందరికి జీర్ణ సమస్యలు ఎదురవుతుంటాయి. దీనికి కారణం ప్రోటీన్ కాదు, వాటిని సరిగ్గా సిద్ధం చేయకపోవ డమేనని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పప్పు దినుసులను తిన్నాక అజీర్తి వస్తుందా.. అయితే కారణం ఇదే. శాకాహారులు ప్రోటీన్ల కోసం ఎక్కువగా పప్పు దినుసులపై ఆధార పడతారు. అయితే శాకాహార ప్రోటీన్లు తిన్న తర్వాత కొందరికి జీర్ణ సమస్యలు ఎదురవు తుంటాయి. దీనికి కారణం ప్రోటీన్ కాదు, వాటిని సరిగ్గా సిద్ధం చేయకపోవడమేనని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బీన్స్, పప్పులు, శనగలు వంటి దినుసులను వండే ముందు కొన్ని గంటలు లేదా రాత్రంతా నానబె ట్టడం చాలా ముఖ్యమని వారు సూచిస్తున్నారు. శాకాహార ప్రోటీన్లు సాధారణంగా ఫైబర్ ఎక్కువగా ఉండటం, సంక్లిష్ట నిర్మాణం కలిగి ఉండటం వల్ల జీర్ణం కావడానికి కొంచెం సమయం పడుతుంది. వీటిలో ఉండే ఫైటేట్స్ , ఎంజైమ్ ఇన్హిబిటర్స్ అనే పదార్థాలు జీర్ణ ప్రక్రియను మందగింపజేస్తాయి. అందుకే సరైన విధంగా సిద్ధం చేయకపోతే గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి.

**నానబెట్టడమే పరిష్కారం.** ఇక ఈ సమస్యకు సులభమైన పరిష్కారం నానబెట్టడమే. పప్పు దినుసులను నీటిలో నానబెట్టినప్పుడు వాటిలోని ఫైటేట్స్ క్రమంగా తగ్గుతాయి. అలాగే ఎంజైమ్స్ యాక్టివేట్ అవుతూ జీర్ణానికి సహాయపడతాయి. దీంతో వండిన తర్వాత అవి తేలికగా జీర్ణమ వుతాయి. శరీరానికి అవసరమైన పోషకా లు సులభంగా గ్రహించబడతాయి. జీర్ణ సమస్య లకు అసలు కారణం శాకాహార ప్రోటీన్లు కావు, వాటిని నానబెట్టకపోవడమే అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కాబట్టి బీన్స్, పప్పులు, శన గలు వండే ముందు తప్పనిసరిగా కొన్ని గంట లు నానబెట్టడం అలవాటు చేసుకోవాలని నిపు ణులు సూచిస్తున్నారు.

**నువ్వులను కూడా..** ఇక నువ్వుల గింజలను (ూవయిఎవ ంవవంం) రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇవి కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్ల వంటి కీలక పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని పెంచడమే కాకుండా, మెదడు ఆరోగ్యం, గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి కూడా సహాయపడతాయి. సరైన విధంగా ఆహారాన్ని సిద్ధం చేసుకోవడం ద్వారా జీర్ణ సమస్యలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

## తరతరాలకూ పొగ ధూమపానం అత్యంత ప్రమాదకరమైన అలవాటు.


ఇది వారి ఆరోగ్యానికే కాకుండా.. తర్వాతి తరం ఆరోగ్యానికి కూడా 'పొగ' బెడుతుంది. పిల్లల జీవక్రియ మీద తీవ్రమైన ప్రభావం చూపుతుంది. తరతరాలకూ పొగధూమపానం అత్యంత ప్రమాదకరమైన అలవాటు. ఇది వారి ఆరోగ్యానికే కాకుండా.. తర్వాతి తరం ఆరోగ్యానికి కూడా 'పొగ' బెడుతుంది. పిల్లల జీవక్రియ మీద తీవ్రమైన ప్రభావం చూపు తుంది. ముఖ్యంగా, తండ్రి తీసుకునే నికోటిన్.. పిల్లల్లో మధుమేహం, కాలేయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. యూని వర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాంటాక్రజ్ శాస్త్రవే త్తలు తాజాగా చేపట్టిన అధ్యయనం ఈ విష యాన్ని బయటపెట్టింది. నిజానికి గర్భిణుల ధూమపానం అలవాటు.. గర్భస్థ శిశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిసిందే! కానీ, తండ్రి ఆరోగ్యం కూడా పుట్టబో యే బిడ్డపై అంతే ప్రభావాన్ని చూపుతుందని ఈ అధ్యయనం స్పష్టం చేస్తున్నది.తండ్రి సిగరెట్ తాగడం వల్ల వారి పిల్లల శరీరంలో చక్కెరను ప్రాసెస్ చేసే విధానం మారిపోతుందని పరి శోధకులు చెబుతున్నారు. ఫలితంగా, రక్తంలో చక్కెర స్థాయులు అసమతుల్యంగా మారుతా యనీ, భవిష్యత్తులో టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.



ఇందుకు కారణాలను వివరిస్తూ.. పురుషుల శు క్రకణాల జన్యువుల మీద నికోటిన్ ప్రభావం చూపుతుందనీ, తద్వారా ఆ మార్పులు పిల్లలకు సంక్రమించి, వారి జీవక్రియను దెబ్బతీస్తాయని తాజా పరిశోధన తేల్చింది.ఈ ప్రభావాలు మధుమేహంతోపాటు పిల్లల్లో కాలేయ పనితీరు మందగించడం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలకూ దారితీస్తుందని సదరు స్టడీ పేర్కొ న్నది. తండ్రి ధూమపానం వల్ల లింగభేదం లేకుండా.. ఆడ, మగ పిల్లలిద్దరూ ప్రభా వితమ వుతారట. అయితే, వారిలో కనిపించే ఇన్సులిన్ స్థాయుల మార్పులు వేర్వేరుగా ఉండవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి, సంతానం కోసం ప్లాన్ చేసుకునే పురు షులు.. కొన్ని నెలల ముందే ధూమపానాన్ని మానేయాలని సూచిస్తున్నారు. దానివల్ల పిల్లలకు ఇలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని చెబుతున్నారు.

## మూలకణ చికిత్స మరింత తేలిక సాంకేతిక ప్రగతితో





**మూలకణ చికిత్స మరింత తేలిక** సాంకేతిక ప్రగతితో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ రోగాల నివారణలో గణనీయమైన ప్రభావం చూపుతో ంది. క్యాన్సర్‌తో బాధ పడే రోగులకే కాకుండా నాన్ క్యాన్సర్ రోగులకు సైతం ఈ విధానం ఉపయోగపడుతోంది. ఈ బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ఏ రోగులకు చేయవచ్చు? ఈ చికిత్సా పద్ధతులు ఎన్ని రకాలు? మూలకణ చికిత్సతో రోగులకు కలిగే లాభాల గురించి, మూలకణ చికిత్సలో నూతన పద్ధతుల గురించి నేటి ఊపిరిలో తెలుసుకుందాంప్రాణాంతకమైన రక్త సంబంధ వ్యాధులతో పోరాడుతున్న రోగులకు ఆశాకిరణం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స. ఒకప్పుడు ప్రాణాలకు ముప్పుగా పరిగణించిన లుకేమియా, తలసేమియా, అప్లాస్టిక్ అనీమి యా వ్యాధులను బోన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్సతో సమర్థవంతంగా అదుపుచే యగలుగు తున్నారు. శరీరంలో రక్త కణాల ఉత్పత్తి దెబ్బ తిన్న సందర్భాల్లో, ఆరోగ్యకరమైన స్టెమ్ సెల్స్‌ను ప్రవేశపెట్టి కొత్త జీవకణాల సృష్టికి మార్గం వేస్తూ రోగికి కొత్త జీవితం అందిస్తుంది.

**బోన్ మ్యారో** శరీరంలోని ప్రతి రక్త కణం బోన్ మ్యారో (ఎముక మజ్జ)లో తయారవుతుంది. మజ్జలోని 'హిమటోపోయిటిక్ స్టెమ్ సెల్స్' (నూజం) ఎర్ర రక్త కణాలు, తెల్లరక్త కణాలు, ప్లేట్‌లెట్స్‌గా మారతాయి. వీటిల్లో ఎర్ర రక్త కణాలు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తాయి. తెల్ల రక్త కణాలు ఇమ్యూనిటీ (రోగ నిరోధక శక్తి)ని కలిగి ఉంటాయి. ప్లేట్ లెట్స్ గాయాల నుంచి రక్త స్రావాన్ని నిరోధించడంలో (రక్తం గడ్డకట్ట డంలో) ఉపయోగపడతాయి. ఒక్కోసారి జన్యు మార్పుల వల్ల రక్తంలో కణాల పెరుగుదల అసాధారణంగా ఉంటుంది. అందువల్ల లుకేమి యా, ఎప్లాస్టిక్ అనీమియా (బోన్ మ్యారో పూర్తిగా పనిచేయకపోవడం వల్ల), తలసేమి యా (జన్యుపరమైన రక్త హీనత), అసాధారణ ఎర్ర రక్త కణాలు ఏర్పడినప్పుడు సికిల్ సెల్ అనీమియా వ్యాధులు వస్తాయి. వాటి నివార ణకు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స అవసరమవుతుంది.

**బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంట్** బోన్‌మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ క్లిష్టమైన చికిత్స. ఈ చికిత్సను ఆటోలాగస్ ట్రాన్స్‌ప్లాంట్, అల్లోజెనిక్ ట్రాన్స్‌ప్లా ంట్ పద్ధతుల్లో చేస్తారు. 1. ఆటోలాగస్ ట్రాన్స్‌ప్లాంట్ఆటోలాగస్ ట్రాన్స్‌ప్లాంట్ చికి త్సను న్యూరో బ్లాస్టోమా, మాద్యులో బ్లాస్టోమా, హై రిస్క్ లింఫోమా చికిత్సలో భాగంగా చేస్తా రు. ఈ విధానంలో రోగి నుంచి సేకరించిన మూల కణాలను తిరిగి అదే రోగికి ఎక్కిస్తారు. అంటే ఈ చికిత్సా విధానంలో డోనర్ అవసరం లేదు.

**చికిత్సా విధానం**
రోగి నుంచి ముందుగా మూల కణాలు సేకరిస్తారు. తర్వాత రోగికి హై డోస్ కీమో లేదా రేడియేషన్ థెరపీ చేస్తారు. ఆ తర్వాత రోగికి అతడి నుంచి సేకరించిన మూల కణాలనే తిరిగి ఎక్కిస్తారు.

**2. అల్లోజెనిక్ ట్రాన్స్‌ప్లాంట్** రిలాప్స్ ఆర్ రిఫ్రాక్టరీ లుకేమియా అనే క్యాన్సర్, తలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, ఎప్లాస్టిక్ అనీమియా, ప్రైమరీ ఇమ్యూన్ డెఫీషియన్సీ డిజార్డర్, ఇన్‌బార్న్ ఎర్రర్ ఆఫ్ మెటబాలిజం వంటి నాన్ క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు అల్లోజెనిక్ ట్రాన్స్‌ప్లాంట్ చికిత్స చేస్తారు. ఈ విధానంలో మూల కణాలను డోనర్ నుంచి సేకరిస్తారు.

**చికిత్సా విధానం** ఈ పద్ధతిలో రోగి రక్త సంబ ంధీకులకు హెచ్‌ఎల్‌ఏ (హ్యూమన్ ల్యూకోసైడ్ ఆంటిజన్) పరీక్ష చేసి, డోనర్‌ను ఎంపిక చేస్తారు. రోగిలోని హెచ్‌ఎల్‌ఏతో డోనర్ హెచ్‌ఎల్‌ఏ పూర్తిగా మ్యాచ్ కావాలి. అలా మ్యాచ్ కాకపోతే అంటే రక్త సంబంధం లేని వారి నుంచి డోనర్‌ను ఎంపిక చేస్తారు. దీనినే మడ్ డోనర్ విధానం అంటారు. ఇలా డోనర్ నుంచి సేకరించిన మూల కణాలను రోగికి మా ర్పిడి చేస్తారు. మడ్ డోనర్ కూడా అందు బాటులో లేనప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో హాఫ్ మ్యాచ్డ్ ఫ్యామిలీ డోనర్‌ను ఎంపిక చేస్తారు. అంటే రోగి కుటుంబ సభ్యుల్లోనే హెచ్‌ఎల్‌ఏ సగం మ్యాచ్ అయిన డోనర్‌ను ఎంపిక చేస్తారు. ఆ డోనర్ నుంచి మూల అంటే రక్త సంబంధం లేని వారి నుంచి డోనర్‌ను ఎంపిక చేస్తారు. దీనినే మడ్ డోనర్ విధానం అంటారు. ఇలా డోనర్ నుంచి సేకరించిన మూల కణాలను రోగికి మా ర్పిడి చేస్తారు. మడ్ డోనర్ కూడా అందు బాటులో లేనప్పుడు కణాలు సేకరిస్తారు. ఈ చికిత్సా విధానంలో ముందుగా రోగికి కీమో థెరపీ లేదా రేడియో థెరపీ చేస్తారు. ఆ తర్వాత సేకరించిన మూల కణాలను ఎక్కిస్తారు.

**పెరిఫెరల్ బ్లడ్ స్టెమ్ సెల్స్** చాలాకాలం నుంచి స్టెమ్ సెల్ థెరపీ (మూలకణ చికిత్స) కోసం స్టెమ్ సెల్స్‌ను బోన్ మ్యారో(ఎముక మజ్జ) నుంచి మాత్రమే సేకరిస్తున్నారు. ఆపరేషన్ థి యేటర్‌లో డోనర్‌కు అనస్తీషియా ఇచ్చి, స్టెమ్ సెల్స్ సేకరించేవారు. ఇది శస్త్ర చికిత్స లాంటి ప్రక్రియ. అందువల్ల డోనర్‌కి నొప్పి అధికంగా ఉండేది. ఇప్పుడు రక్తం నుంచే మూల కణాలను సేకరించే పద్ధతి అందుబాటులోకి వచ్చింది. దీనిని పెరిఫెరల్ బ్లడ్ స్టెమ్ సెల్స్ (పీబీఎస్‌సీ) అంటారు. ఈ పద్ధతిలో డోనర్‌కి నొప్పి, ఆరోగ్య సమస్య రాదు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ కోసం రోగి నాలుగు వారాల పాటు దవాఖా నలోనే ఉండాల్సి ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ సోక కుండా జాగ్రత్తగా ఉండాలి. ఆరు నెలల నుంచి సంవత్సర కాలం వైద్యుల పర్యవేక్షణ అవసరం.

**పిండానికి పరీక్ష**
పిల్లల్లో క్యాన్సర్స్, బ్లడ్ డిజార్డర్స్ రావడానికి ఖచ్చితమైన కారణాలు తెలియవు. తలసే మియా, సికిల్‌సెల్ వంటి బ్లడ్ డిజార్డర్స్ వచ్చే అవకాశాన్ని ముందుగానే గుర్తించి జాగ్రత్త పడే అవకాశం ఉంది. దీని కోసం దంపతులు 'హెచ్‌బీ ఎలక్ట్రో ఫోరెసిస్' అనే వైద్యపరీక్ష చేయి ంచుకోవాల్సి ఉంటుంది. ఈ పరీక్షలో ఇద్దరికీ తలసేమియా ట్రేట్ అంటే హెచ్‌బీ ఎలక్ట్రో ఫోరెసిస్ పాజిటివ్ ఉంటే వారికి పుట్టబోయే బిడ్డకు తలసేమియా వచ్చే ప్రమాదం 25 శాతం వరకు ఉంటుంది. ఇద్దరిలో ఒకరికే తలసేమియా ట్రేట్ ఉంటే వారికి పుట్టబోయే బిడ్డకు ఎలాంటి ప్రమాదం లేనట్లే. ఇద్దరిలో తలసేమియా ట్రేట్ ఉంటే గర్భందాల్చితే... పిండానికి సీవీఎస్ లేదా అమ్నియో సెంటసిస్ పరీక్ష చేయాలి. ఈ పరీక్షలో ఫలితం పాజిటివ్ వస్తే బిడ్డ భవిష్యత్ దృష్ట్యా చట్ట ప్రకారం ఆ పిండాన్ని తొలగించుకునే హక్కు దంపతులకు ఉంటుంది.

**తలసేమియా బాల్ సేవా యోజన్** తలసేమియా, ఎప్లాస్టిక్ అనీమియాకు చికిత్స పొందుతున్న రోగులను ఆదుకునేందుకు కేంద్ర ఆరోగ్య పథకాలు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది బాధితులకు ఈ విషయం తెలియక చికిత్స కోసం అప్పులపాలవుతుంటారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'తలసేమియా బాల్ సేవా యోజన్' అనే ఆరోగ్య పథకం ద్వారా కోల్ ఇండియా ఆర్థిక సహాయం చేస్తోంది.

